**ప్ర 2. ) వచన కావ్యం వికాసం, విశిష్టతను తెలపండి?**

జ) తెలుగులో గద్యం ,వచనం అనే పదాలు ఒకే అర్ధంలో వాడబడుతున్నాయి.అయితే వచనం ఛందో నియమాలు కలది అని సంస్కృత సాహిత్యం వల్ల తెలుస్తుంది.

**వచన కావ్య లక్షణాలు:**

**1.** సహజంగా గ్రాంధికభాషలో ఉంటాయి.

2. కథా రచనకు ప్రాముఖ్యం ఉంటుంది.

3. ఇది కథా కథన శైలి లో ఉంటుంది.

4. సాంఘిక,రాజకీయ అంశాలతో పాటు పౌరాణిక, అద్భుత విషయాలకు స్థానం.

**వచన కావ్యాల విశిష్టత:**

విశ్వనాథ నాయకుని స్థానాపతి రచించిన 'రాయవాచకం' వచన కావ్యాల్లో మొదటిది. ఇందులో శ్రీకృష్ణదేవరాయల దినచర్య తో పాటు నీతి, సాంఘిక, రాజకీయ అంశాలు పొందుపరచబడ్డాయి. వాడుక భాషకి ప్రాముఖ్యం ఇవ్వడం రాయవాచకం విశిష్టత.

వచన కావ్యానికి దక్షిణాంధ్ర యుగంలోనే గౌరవం లభించింది. విజయ రంగ చొక్కనాథుడు' శ్రీ రంగ మహత్యం' 'మాఘమాసం' అనే క్షేత్ర మహాత్మ్య కావ్యాలు రచించాడు. అయితే బాగా ప్రాచుర్యం పొందిన కావ్యం సుముఖము వేంకట కృష్ణప్ప నాయకుడు రచించిన జైమిని భారతం.పఠన పాఠనాలలో వ్యాప్తి కెక్కిన గోపీనాథ కవి రాసిన విచిత్ర రామాయణం, పుష్పగిరి తిమ్మన రచించిన 'భాగవత సారము' పేర్కొనదగిన వచన కావ్యాలు.

18వ శతాబ్ది పూర్వార్ధంలో అచ్చు యంత్రాలు రావడంతో వచన రచనకు ప్రాముఖ్యం పెరిగింది. రావిపాటి గురుమూర్తి శాస్త్రి విక్రమార్కుని కథలు, పంచతంత్ర కథలు,బేతాళ కథలు వెలువడ్డాయి. ఏనుగుల వీరాస్వామి రచించిన 'కాశీ యాత్ర చరిత్ర', కోలా శేషాచల కవి రచించిన 'నీలగిరి యాత్ర రచనలు' మొదలైన వచన కావ్యాలు ప్రసిద్ధి చెందాయి. సామినేని ముద్దు నరసింహం రాసిన 'హితసూచని' కావ్యం కాకపోయినా,నాటి సాంఘిక పరిస్థితులకి, వచన శైలికి నిదర్శనంగా నిలుస్తుంది. .

ఆధునిక వచన కావ్యాలకు నాంది పలికిన వాడు చిన్నయసూరి . ఇతని నీతిచంద్రిక నేటికీ వ్యాప్తిలో ఉండడం గమనార్హం. సంధి,విగ్రహం మొదలైనవి తెలుగు వచనానికి పుష్టిని

కలిగించాయి. మధుర సుబ్బన్న దీక్షితులు రచించిన 'కాశీ మజిలీ కథలు' ఆబాలగోపాలాన్ని ఆకట్టుకున్నాయి. నేటి వచన కావ్యంగా నవలను చెప్పవచ్చు అని అంటారు.

తెలుగు సాహిత్య చరిత్రలో పద్యకావ్యాలకి పెద్దపీట వేశారు. వచన కావ్యాలకు 17,18 శతాబ్దాలలో ప్రాధాన్యం లభించింది. అయినా వచన కావ్యాలు కథా కథనానికి, సాంఘిక చారిత్రక, పౌరాణిక అంశాలకు సాక్షీభూతంగా నిలిచాయి. వచన కావ్యాలు తెలుగు భాషలో గల సామెతలకు, పలుకుబడులకు వచన కావ్యాల్లో మంచి స్థానం లభించింది. తెలుగు భాష వచన కావ్యాలకి శక్తివంతమని నిరూపించబడింది.